
భూమిపూజ చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ

అన్ని రంగాల్లో అభివృద్ధే ధ్యేయం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- రుద్రంగిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రుద్రంగి, అక్టోబర్ 27 : రుద్రంగి అభివృద్ధే లక్షమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రూ. 89 లక్షలతో సీసీరోడ్లు, కేజీబీవీ పాఠశాల ప్రహరీ, శ్మశానవాటిక నిర్మాణాలకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, అధికారులతో కలిసి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో వేములవాడ తర్వాత రుద్రంగి గ్రామం అత్యంత వేగంగా పట్టణీకరణగా చెందుతున్న తరుణంలో అవసరాలకు అనుగుణంగా వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. రుద్రంగి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో శేషాద్రి, పీఆర్ ఈఈ భూమేశ్, డీఈ పవణకుమారి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, ఎంపీడీవో నటరాజ్, ఎస్ఐ అశోక్, ఏఈ మనోహర్, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత నాయకులు ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్, తర్రె మనోహర్, యాదయ్య, నర్సరెడ్డి, లచ్చిరెడ్డి, గండి నారాయణ, పల్లి గంగాధర్, బైరి గంగమల్లయ్య, ఇప్ప మహేశ్, దాసరి గంగారాజం, దువ్వక గంగాధర్ ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర కల్పిస్తూ, సన్నరకం వడ్లకు రూ. 500 బోనస్ అందజేస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని సనుగుల, మూడపల్లి గ్రామాల్లో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఇక్కడ ప్యాక్స్ చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్ రావు, వైస్ చైర్మన్ పుల్కం మోహన్, సీఈవో శ్రీ వర్ధన్, రైతు సంఘం నాయకులు అల్లూరి తిరుపతిరెడ్డి, నాయకులు బాణాల రవీందర్ రెడ్డి, మ్యాకల గణేశ్ తదితరులు ఉన్నారు.

నేర ఛేదనలో సాక్ష్యాధారాల సేకరణ కీలకం

- ఎస్పీ అఖిల్ మహాజన్
- స్టేషన్ రైటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహణ

అవగాహన కల్పిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, అక్టోబర్ 27: నేర ఛేదనలో సాక్ష్యాధారాలు సేకరన కీలకమని సాక్షాల వల్ల నేర నిరూపన జరిగి నిందితులకు శిక్షలు పడే అవకాశాలు ఉంటాయని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఈ మేరకు ఆదివారం పోలీస్ స్టేషన్ రైటర్లకు క్రైమ్ సీన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడారు. ఫిర్యాదు స్వీకరణ నుంచి కేసు నమోదు చార్జిషీట్ వరకు పరిశోధన చేసి, ఫైనల్ చేసి కోర్టులో నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలన్నారు. హత్య సందర్భం, ఆత్మహత్య, నీటిలో దూకి ఆత్మహత్య, విషంతాగి, కరెంట్‌షాక్, పాముకాటుతో చనిపోయిన సందర్భంలో సందర్శించిన సమయంలో సాక్ష్యాధారలు ఏవిధంగా సేకరించాలి, శవ పంచనామా ఎలా చేయాలి, నేరస్థలంలో ఏవస్తువులు స్వాధీనం చేసుకోవాలి, ఎలాంటి విషయాలను గమనించాలి, సాక్షుల వాంగ్మూలం ఏవిధంగా నమోదు చేయాలి, ఫోరెనిక్స్ లైబరేటరీకి ఎం పంపించాలి అనే అంశాలపై సహజసిద్ధంగా ఏర్పాటు చేసిన క్రైమ్‌సీన్ల ద్వారా శిక్షణ నిర్వహించినట్లు వెల్లడించారు. అదనపు ఎస్పీ చంద్రయ్య, డీసీఆర్బీ సీఐ శ్రీనివాస్, మధు, ఎస్ఐ జ్యోతి, పోలీస్‌స్టేషన్ల రైటర్లు పాల్గొన్నారు.

ధాన్యం తూకం వేయించాలి

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహా రెడ్డి

ఇల్లంతకుంట, అక్టోబర్ 27 : మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి నెల రోజులవుతున్నా ఇప్పటి వరకు తూకం చాలుకాకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాసులు పేరుకుపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ ప్రారంభించారు కానీ, ఇప్పటి వరకు ఆయా కొనుగోలు కేంద్రాల్లో కనీసం గన్నీ సంచులు కూడా రాలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ధాన్యాన్ని తూకం వేయించి రైతులకు అండగా నిలవాలని, లేకుంటే బీఆర్ఎస్ రైతుల పక్షాన పోరాడుతామని పేర్కొన్నారు.

నేడు సిరిసిల్ల ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డీఎం

కలెక్టరేట్, అక్టోబర్ 27 : సిరిసిల్ల ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డీఎం ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ ఏ ప్రకాశ్ రావు ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. సిరిసిల్ల జిల్లాలోని ప్రయాణికుల నుంచి సలహాలు సూచనల కోసం 'డయల్ యువర్ డిపో మేనేజర్' కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 వరకు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఫోన్ నంబర్ 90634 03773 ను సంప్రదించాలని డీఎం వెల్లడించారు.

పేదల పక్షాన పోరాడేది ఎర్ర జెండానే

సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అరుణ్‌కుమార్

వీర్నపల్లి, అక్టోబర్ 27 : పేద ప్రజల పక్షనా పోరాడేది ఎర్రజెండానే అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మల్లారపు అరుణ్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలో జిల్లా అధ్యక్షుడు ఎగుమంటి మల్లారెడ్డి ఆధ్వర్యంలో మహాసభ ఏర్పాటు చేయగా, ఆయన మాట్లాడారు. సీపీఎం పార్టీని అన్ని గ్రామాల్లోకి విస్తరించి, పూర్వవైభవం తీసుకువస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. వెంకట్రాయినీ చెరువులో భూములు కొల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. మండలంలో పోడు వ్యవసాయం చేస్తున్న రైతులకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. వీర్నపల్లి నూతన మండలంగా ఏర్పడి ఎనిమిదేళ్లు కావస్తున్నా ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు లేవని, వెంటనే నిర్మించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్, వెంకట్, దేవయ్య, చంద్రయ్య, జాఫర్, అంజయ్య, మనోజ్, దినకర్, రాములు, సుమన్ పాల్గొన్నారు.

భక్తజన సంద్రం రాజన్న ఆలయం

వేములవాడ టౌన్, అక్టోబర్ 27 : రాజన్న ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. దీంతో రాజన్న సన్నిధిలో పాటు అనుబంధ ఆలయమైన భీమేశ్వరాలయం, బద్దిపోచమ్మ, ప్రధాన వీధులు భక్తులతో కళకళలాడాయి. ఆదివారం సెలవుదినం కావడంతో సుమారు 40 వేలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అధికారులు ముందస్తు చర్యతో ఆలయ గర్భగుడిలో భక్తులు నిర్వహించుకునే ఆర్జితసేవలైన అభిషేకాలు రద్దుచేశారు. రాజన్నకు భక్తులు కోడెమొక్కులు చెల్లించుకున్నారు. రాజన్నకు దాదాపు 18 లక్షలకు పైగా ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఈవో వినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు ఏర్పాట్లు చేశారు.

క్యూలైన్లో దర్శనం కోసం నిలబడ్డ భక్తులు

రైతులను ఆదుకోవాలి

ముస్తాబాద్, అక్టోబర్ 27: అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఓరుగంటి తిరుపతి, ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్మెట రాజు వ్యవసాయ సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి రైతులు కొనుగోలు కేంద్రాలో పోసిన ధాన్యం, కోతకు వచ్చిన వరి పంటలు పెద్ద ఎత్తున నష్టపోయారని, ఆదివారం సచివాలయం లో మంత్రిని కలిసి వినతిపత్రం అందించినట్లు తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు.

ఉత్సాహంగా ఎస్‌జీఎఫ్ కబడ్డీ పోటీలు

విజేతలతో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి

బోయినపల్లి, అక్టోబర్ 27: ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి అండర్-17 ఇయర్స్ బాలబాలికల కబడ్డీ పోటీలను మండలంలోని కొదురుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో అండర్-17 ఇయర్స్ బాలుర విభాగంలో రాజన్న సిరిసిల్ల ప్రథమ స్థానం, కరీంనగర్ ద్వితీయ స్థానం సాధించాయి. అలాగే అండర్-17 ఇయర్స్ బాలికల విభాగంలో జగిత్యాల మొదటి స్థానం రాజన్న సిరిసిల్ల జిల్లా రెండో స్థానంలో నిలిచాయని ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

అసంబద్ధమైన సర్దుబాటు ఉత్తర్వులు నిలిపివేయాలి

పలు ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

తెలంగాణ చౌక్, అక్టోబర్ 27: జిల్లాలో జరిగిన ఉపాధ్యాయుల సర్దుబాటులో అనేక లోపాలున్నాయని నిబంధనలకు విరుద్ధంగా చేసిన సర్దుబాటు ఉత్తర్వులు నిలిపేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాతూరి మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాతూరి మహేందర్‌రెడ్డి, డీటీఎఫ్ అధ్యక్షుడు దొంతుల శ్రీహరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఐదు డీఏలు బకాయిలు ఉన్న నేపథ్యంలో ఆర్థిక పరిస్థితి బాగోలేదటూ కేవలం ఒకే డీఏను విడుదల చేయడం విచారకరమన్నారు. ఉద్యోగులకు సంబంధించి ఈ అంశాలను పరిష్కరిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం దాటవేసే దోరణి అవలంబిస్తోందన్నారు.

ఉపాధ్యాయుల అసంబద్ధ సర్దుబాటును నిలిపివేయాలి

గంభీరావుపేట, అక్టోబర్ 27 : ఉపాధ్యాయులను వర్క్ అడ్జస్ట్‌మెంట్ పేరిట ఇతర పాఠశాలలకు పంపించడంలో సీనియార్టీని పాటించకుండా చేసిన అసంబద్ధ సర్దుబాటును వెంటనే నిలిపివేయాలని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎర్ర సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీనియారిటీ ప్రాతిపాదికన వారికి ఆప్షన్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

మూఢ నమ్మకాలపై అవగాహన

ఇల్లంతకుంట, అక్టోబర్ 27 : మండలంలోని గొల్లపల్లిలో ఆదివారం మూఢ నమ్మకాలపై జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు ప్రజలకు అవగాహన కల్పించామని ఎస్ఐ కదిరె శ్రీకాంత్ అన్నారు. గ్రామంలో మీ కోసం ప్రోగ్రాంలో భాగంగా సైబర్ నేరాలు, గంజాయి, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. 100 డయల్‌పై, గ్రామాల్లో జరుగుతున్న మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించామన్నారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్

మట్టిని తరలిస్తున్న టిప్పర్లు పట్టివేత

వేములవాడ రూరల్, అక్టోబర్ 27 : మండలంలోని అగ్రహారం శివారులోని గుట్టల నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్లను పోలీసులు పట్టుకొని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. అగ్రహారం గుట్టలో మట్టి తీయవద్దని అధికారులు అదేశాలు జారీ చేసిన గుట్ట సమీపంలో భూమిని చదును చేసి, మట్టిని తరలిస్తున్నారనే సమాచారం మేరకు.. పోలీసులు అక్కడికి వెళ్లి రెండు టిప్పర్లను పట్టుకోని రెవెన్యూ అధికారులకు అప్పగించారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 27 : గౌడ ఎంప్లాయీస్ అసోషియేషన్(గోపా) ఆధ్వర్యంలో ఇటీవల ఎంపికైన నూతన ఉపాధ్యాయులను సన్మానించారు. ఆదివారం మండల కేంద్రంలో ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించిన కొండా శ్రీనివాస్‌గౌడ్, ఆకుల శేఖర్‌గౌడ్, లింగాల శ్రీనివాస్‌గౌడ్, రంగు ప్రవీణ్‌గౌడ్‌ను శాలువాతో సన్మానించారు. ఇక్కడ సంఘం అధ్యక్షుడు కదిరె రమేశ్, నాయకులు గంట కార్తిక్‌గౌడ్ ఉన్నారు.

ముస్లింలకు దక్కిన గౌరవం..

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 27 : బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సాబెరా బేగంకు ఇచ్చిన అవకాశాన్ని ముస్లింలకు దక్కిన గౌరవంగా భావిస్తామని ఆ సంఘం మండలాధ్యక్షుడు సాదుల్లా అన్నారు. ఆదివారం ఏఎంసీ పాలక వర్గాన్ని సన్మానించి మాట్లాడారు. రైతులకు సేవలందించడంలో కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఇక్కడ సంఘం జిల్లా అధ్యక్షుడు సాహెబ్, మండల యూత్ అధ్యక్షుడు సయ్యద్ షరీఫ్, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, మహ్మద్ లతీఫ్ ఉన్నారు.

మాట్లాడుతున్న జగిత్యాల బస్టాండ్ భూ నిర్వాసితులు

సమస్యను పరిష్కరించాలి

భూ నిర్వాసితులు ప్రభుత్వ విప్‌నకు వినతి

వేములవాడ, అక్టోబర్ 27: తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ భూ నిర్వాసితులు ఆదివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిశారు. ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ వేములవాడ పట్టణంలోని జగిత్యాల బస్టాండ్ సమీపంలో నుతన బస్టాండ్ నిర్మాణం కోసం భూ సేకరణ చేస్తామని నోటిఫికేషన్ ఇచ్చి ఎలాంటి క్రయవిక్రయాలు జరగకుండా కూడా సర్వే నంబర్లు కూడా బ్లాక్ చేశారని, ఎమ్మెల్యేకు వివరించారు. ఇప్పటికే ఒక బస్టాండ్ ఉన్నందున, ఉన్న నిషేధాన్ని ఎత్తివేసి మాకు తిరిగి హక్కులు కల్పించి ఆదుకోవాలన్నారు. కోరుట్ల బస్టాండ్ వద్ద నిర్వాసితులు ఒక్కసారిగా 100 మందికి పైగా చేరుకొని ఎమ్మెల్యేను కోరడంతో నిర్వాసితుల తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. తన వద్దకు ఇప్పటికే రెండుసార్లు వచ్చారని, సమయం ఇచ్చి కూడా మాట్లాడాలని, ఇలా రోడ్డుపై మాట్లాడం సరికాదని మందలించినట్లు సమాచారం. ఏదైనా సమస్య ఉంటే ఇంటికి వస్తే తాను తప్పకుండా సమయం ఇచ్చి పరిష్కరించేందుకు కృషి చేస్తాను కానీ, ఈ పద్ధతి సరికాదంటూ ఆయన కొంత అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం.

ఉద్యమ కళాకారులను ఆదుకోండి

బోయినపల్లి, అక్టోబర్ 27 : మండలకేంద్రంలో ఆదివారం ఉద్యమ కళాకారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి తమపై దయతలంచి ఉద్యమ కళాకారులను గుర్తింపునకు ఒక కమిటీ వేసి, కళాకారులను తక్షణమే ఆదుకోవాలని కోరారు. సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా సహాయ కార్యదర్శి కనపర్తి హనుమాన్లు, మండలాధ్యక్షుడు మొగులోజు లక్ష్మీరాజం, మండల కార్యదర్శి బిల్లా వెంకటనర్సు, గాయకులు సావనపల్లి లక్ష్మీనారాయణ, తబలిస్ట్ బిల్లా శంకర్, గాయకులు బిల్లా కమలాకర్, కళాకారుడు మగులోజి రమేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హనుమాండ్లు

పెండింగ్ బిల్లులు చెల్లించాలి


నిరాహారదీక్షకు మద్దతు తెలుపుతున్న వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సదానందం

వేములవాడ రూరల్, అక్టోబర్ 27 : మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ సర్పంచ్‌ల జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరాహారదీక్షకు వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసే సదానందం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ బిల్లును వెంటనే ప్రభుత్వం చెల్లించాలన్నారు. మాజీ సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర వాహించారని, ఎన్నో కష్టాలు అనుభవించి, డబ్బులను అప్పుగా తీసుకొని గ్రామాభివృద్ధికి ఖర్చు చేస్తే వారికి ఇప్పటి వరకు డబ్బులు చెల్లించకపోవడం దారుణమన్నారు. వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించాలన్నారు. మాజీ గవర్నమెంట్ ప్లీడర్ పొత్తూరి అనిల్ మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఉన్నారు.

కళాకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

మాట్లాడుతున్న రాష్ట్ర కన్వీనర్ పోశెట్టి

వేములవాడ టౌన్, అక్టోబర్ 27: కళాకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ ఎల్ల పోశెట్టి అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణ సంస్థ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు.. 33 జిల్లాల్లో కళాకారుల ప్రెస్‌మీట్‌లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్ల పోశెట్టి మాట్లాడుతూ ఉద్యమ కళాకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ఉద్యమ కళాకారులను గుర్తించడానికి వెంటనే ఒక కమిటీని ఏర్పాటు చేసి, ఉద్యమ కళాకారుల గుర్తింపు కార్డులను ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో వారాల దేవయ్య, బొడ్డు రాములు, సావనపెల్లి శ్రీనివాస్, మానువాడ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED PLOTS

★Plots Required: WANTED PLOTS & ACRE'S OF LANDS: SHAMEERPET, VIDHARBA ALIYABAD, INDUS PARK, CELEBRITY HOMES MY SPACE, GAYATRI LAYOUT THUMKUNTA, ORIJITHA LAYOUT, SILENT WORLD, S.N.R. LAYOUT, THIMMAIAPALLY, BOLLARAM AND NEAR BY CONTACT: 9949922669
NTK-335008

కావలెను

★కరీంనగర్ ప్రశాంత్‌నగర్ లోని హిమాలయ మినరల్ వాటర్ ప్లాంట్‌లో పనిచేయుటకు డ్రైవర్లు మరియు హెల్పర్లు (M/F) కావలెను. భోజనం+వసతి కల్పించబడును. సంప్ర|| సెల్: 7981054327, 7093413912
NTK-335404

WANTED

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 8008289703.
KNR-NT-98842

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

వేములవాడ రూరల్, అక్టోబర్ 27: పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో చదువుతున్న రోమాల శ్యాంకు మార్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, పీఈటీ దేవయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 28, 29, 30 తేదీల్లో పెద్దపలిల జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని తెలిపారు.

ధాన్యం దళారుల పాలు

- కాంగ్రెస్ పాలనలో కేంద్రాల్లోనే దళారుల తూకం
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- నష్టపోతున్న రైతులు

కొండాపూర్‌లో ధాన్యాన్ని మిల్లర్లకు విక్రయిస్తున్న రైతులు

కోనరావుపేట, అక్టోబర్ 27 : ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభోత్సవాలతోనే సరిపెడుతుంది. గ్రామాల్లో ఎమ్మెల్యే, అధికారులు కొనుగోలు కేంద్రాలను ఎంతో ఆర్భాటంగా ఏర్పాటు చేసి, పది రోజులు కావస్తున్నా కాంటా వేసేవారే దిక్కు లేరు. పేరుకే కేంద్రాలను ఏర్పాటు చేయడం తప్ప కొనుగోళ్లు ఎక్కడ కూడా ప్రారంభించలేదు. దీంతో రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంట మిళ్లర్లు, దళారులు, వ్యాపారులను ఆశ్రయించి తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. మద్దతు ధర, వరికి బోనస్ దేవుడెరుగు.. కొనుగోలు ఎప్పుడు చేస్తారు.. బాబోయంటూ రైతులు అవేదన చెందుతున్నారు. ఇదంతా చూసిన అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడంతో రైతులు ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఈ నెల 17న మామిడిపల్లి, నిజామాబాద్ గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆకస్మికంగా ప్రారంభించారు. దీంతో అధికారులు సైతం అప్రమత్తమై అన్ని గ్రామాల్లో తూతూ మంత్రంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అధికారులు అప్పటికప్పుడు సెంటర్లకు గన్నీసంచులు చేరవేయడం ఎంతో ఆర్భాటంగా చేశారు. కానీ, గన్నీసంచులు వర్షానికి తడుస్తూ చెట్ల కిందనే ములుగుతున్నాయి. రైతన్నలు వరి పంట కోసి ఇరువై అయిదు రోజులు కావస్తున్నా ధాన్యం తూకం వేయడం లేదు.. దీంతో రైతులు చేసేదేమిలేక మిల్లర్లకు, దళారులకు ధాన్యం తక్కువ ధరకే విక్రయిస్తూ నష్టపోతున్నారు.

ధాన్యం దళారుల పాలు..

మండలంలోని వేంకట్రావుపేట, కొండాపూర్, నిజామాబాద్ గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే దళారులు ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. ఏకంగా కొనుగోలు కేంద్రంలోకి వెళ్లి లారీలతో ధాన్యంను మిల్లలుకు తరలిస్తున్నారు. అంతేకాకుండా రైస్ మిల్లర్ల యజమానులు సైతం ప్రభుత్వానికి సీఎంఆర్ రైస్ గడువులోపు ఇవ్వాలని రైతుల వద్ద నుంచే తక్కువ ధరకే ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. తేమ శాతం వచ్చిన ధాన్యంకు రూ. 2100, తేమ శాతం రాని ధాన్యంకు రూ.1850 ధర అంటూ కొనుగోలు కేంద్రాల నుంచే ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. ఇదంతా ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే జరుగుతుందని, రైతులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరపాలని రైతులు కోరుతున్నారు.

ధాన్యం పోసి ఇరువై ఐదు రోజులవుతంది..

నిజామాబాద్ గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లు పోసి ఇరువైఐదు రోజు లు అవుతుంది. వరి ధాన్యం పోసినంక పదిహేను రోజులకు సెంటర్ ప్రారంభించారు. కలెక్టర్ వచ్చి వడ్లు చూసి వెంటనే కొనుగోలు చేయాలని సూచించాడు. ప్రతి రోజు ధాన్యం ఆరబెడుతున్నాం. వర్షం వస్తదేమోనని భయంతో మళ్లీ కుప్పపోస్తున్నం. దీంతో రోజంతా వడ్ల కాడనే ఉండిపోవడం అవుతుంది. ఎప్పుడు వడ్లు కొంటారు అని అడుగుతే మిల్లులు అలాట్‌మెంట్ కాలేవని చెపుతున్నారు. ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయాలి. లేదంటే దళారులకు అమ్మడం తప్ప మరో పరిస్థితి లేదు. - ఈర్ల రాజు, రైతు, నిజామాబాద్

రైతులు మద్దతు ధరను పొందాలి

కేంద్రం ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్, సెస్ డైరెక్టర్

గంభీరావుపేట, అక్టోబర్ 27 : ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి, మద్దతు ధరను పొందాలని ఏఎంసీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ అన్నారు. మండలంలోని గోరంటాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కేంద్రాన్ని ఆదివారం స్థానిక నేతలు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణ రావు, సీఈవో రాజిరెడ్డి, నేతలు కొమిరిశెట్టి తిరుపతి, లక్ష్మణ్, హన్మాండ్లు, రామాంజ గౌడ్, మోతె రాజిరెడ్డి, రామచంద్రారెడ్డి, రాగుల అంజిరెడ్డి, రాజవీర్, పిట్ల వెంకటి, రా